# INFORMATION BROCHURE

**INDIAN OIL CORPORATION LTD**

**BHARAT PETROLEUM CORPORATION LTD**

**HINDUSTAN PETROLEUM CORPORATION LTD**

# FOR SELECTION OF

# RAJIV GANDHI GRAMIN LPG VITARAK (RGGLV)

## రాజీవ్ గాంధీ గ్రామీణ ఎల్.పి.జి. వితరక్ డిస్ట్రిబ్యూటర్ నియామకం కొరకు మార్గదర్శక సూత్రాలు

## వివరణిక

**1. రాజీవ్‌గాంధీ గ్రామీణ ఎల్.పి.జి. వితరక్ (RGGLV)**

14.2 కి.గ్రా. బరువు గల 600 ఎల్.పి.జి. సిలిండర్ల సగటు నెలవారి అమ్మకపు సామర్థ్యం మరియు సుమారు 5 కి.గ్రా. తలసరి నెలవారీ వినియోగంపై ఆధారపడి రాజీవ్‌గాంధీ గ్రామీణ ఎల్.పి.జి. వితరక్ నెలకొల్పడానికి ప్రదేశాలు విస్తృతంగా గుర్తించబడినవి. జనాభా, జనాభా వృద్ధిరేటు, ప్రదేశం యొక్క ఆర్థికాభివృద్ధి అవకాశాలు, సమీపంలోగల ప్రస్తుత పంపిణీదారు నుంచి ఉన్న దూరం ఆధారంగా రీఫిల్ అమ్మకం సామర్థ్యం మదింపు చేయబడుతుంది.

గుర్తింపు పొందిన ప్రదేశంలో RGGLV వ్యాపార నిమిత్తమై నెలకొల్పబడుతుంది మరియు సాధారణ వ్యాపార నష్టాలు ఉంటాయి. హామీ గల రాబడులకు లేదా లాభాలకు లేదా రీఫిల్ అమ్మకం పరిమాణానికి గ్యారంటీ ఉండదు. RGGLV ప్రొప్రయిటర్ దీనిని సొంతంగా నిర్వహించాలి మరియు అవసరమైతే సహాయానికి ఏ వ్యక్తినైనా నియమించుకోవచ్చును.

**2. రాజీవ్‌గాంధీ గ్రామీణ ఎల్.పి.జి. వితరక్‌కి రిజర్వేషన్:**

అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం మినహా అన్ని రాష్ట్రాలలోని వివిధ కేటగిరీలకు రిజర్వేషన్ల శాతం దిగువ విధంగా ఉన్నాయి.

| | | |
|---|---|---|
| ఎ. | ఓపెన్ కేటగిరి (O) | 50% |
| బి. | షెడ్యూల్ కులాలు/షెడ్యూల్ తెగలు (SC/ST) | 25% |
| సి. | రక్షణ సిబ్బంది (DP)/ పారామిలిటరీ/పోలీస్/ప్రభుత్వ సిబ్బంది(PMP) శారీరక వికలాంగుల సిబ్బంది(PH) విశేష ప్రతిభ గల క్రీడాకారులు (OSP) గల ఉమ్మడి కేటగిరి (CC) | DP/PMP/PH/OSP లకు అన్నింటిని కలిపి 25% |

పైన తెలిపిన విధంగా రిజర్వేషన్లు చమురు సంస్థల ప్రాతిపదిపై (అనగా IOCL, BPCL, HPCL ద్వారా ఉమ్మడిగా) 100 పాయింట్ల రోస్టర్ రాష్ట్రం వారీగా సాధించబడుతుంది. సంబంధిత రాష్ట్రాలలో జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్.సి. మరియు ఎస్.టి.ల మధ్య పంపిణీ జరుగును.

అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాంల కొరకు ఈశాన్య రాష్ట్రాలలోని గిరిజన ప్రాంతాలలో రాజీవ్‌గాంధీ గ్రామీణ ఎల్.పి.జి. వితరక్ కొరకు రిజర్వేషన్లు దిగువ విధంగా ఉన్నాయి.

| రాష్ట్రం | ఎస్.టి. కేటగిరికి మంజూరయ్యే డీలర్‌షిప్ RGGLV శాతం | ఓపెన్ కేటగిరికి మంజూరయ్యే డీలర్‌షిప్ RGGLV శాతం |
|---|---|---|
| అరుణాచల్ ప్రదేశ్ | 70 | 30 |
| మేఘాలయ | 80 | 20 |
| నాగాలాండ్ | 80 | 20 |
| మిజోరాం | 90 | 10 |

రిజర్వ్‌డ్ కేటగిరీ ప్రదేశాలకు కేటాయించడానకి, ప్రకటనకు ప్రతిస్పందనగా ప్రతిస్పందన ఏమీలేనట్లయితే లేదా అర్హత గల అభ్యర్థి లభించకపోతే లేదా ఏ అభ్యర్థి అర్హత పొందకపోతే లేదా ఎంపికైనా అభ్యర్థులందరు RGGLV ఏర్పాటు చేయలేకపోతే, సదరు ప్రదేశం 'ఓపెన్' కేటగిరీ క్రింద తిరిగి ప్రకటించబడుతుంది.

3. **డీలర్ల ఎంపిక విధానం:**

రాజీవ్‌గాంధీ గ్రామీణ ఎల్.పి.జి. వితరక్ నెలకొల్పబడే రాష్ట్రంలో అత్యధిక సర్క్యులేషన్ గల ఒక ప్రముఖ వార్తాపత్రికలో మరియు జిల్లాలో అత్యధిక సర్క్యులేషన్ కలిగిన మరో వార్తాపత్రికలో ప్రకటనల ద్వారా దరఖాస్తులు కోరడం ద్వారా ఎంపిక జరుగుతుంది.

రాజీవ్‌గాంధీ గ్రామీణ ఎల్.పి.జి. వితరక్ డిస్ట్రిబ్యూటర్ సెలక్షన్ అర్హత పొందిన అందరు ధరఖాస్తు దారుల పేర డ్రా పద్ధతి ద్వారా ఒకరు ఎంపిక చేయబడుతారు. యస్.సి./యస్.టి. అభ్యర్థులకు కనిష్ఠ 60% మార్కులు వచ్చినచో అర్హులగుదురు. ఇతర క్యాటగిరి అభ్యర్థులు అర్హులగుటకు కనిష్ఠము 80% మార్కులు రావాలి. వ్యక్తిగత దరఖాస్తుదార్లు మాత్రమే అర్హులు. అయితే, దరఖాస్తుదారు మరియు అతని/ఆమె భార్య/భర్త (అంటే RGGLV ల సహ యజమానిగా భార్య/భర్త) ఉమ్మడి పేర్లపై అన్ని RGGLV లు ఉంటాయి. ఒకవేళ దరఖాస్తుదారు అవివాహితుడు/విడాకులు తీసుకున్న వాడు/ వితంతువు/భార్యను కోల్పోయిన వారైతే, వివాహం/పునర్వివాహం అయిన తర్వాత భార్య/భర్తను సహ యజమాని చేసుకుంటామని హామీపత్రం వ్రాసి ఇవ్వాలి. సహయజమాని అంటే భార్య/భర్త RGGLV లో 50% భాగస్వామిగా ఉంటారు.

4. **అన్ని వర్గాలకు ఉమ్మడి అర్హత.**

ఆర్.జి.జి.యల్.వి. ధరఖాస్తుదారుడు తప్పనిసరిగా

(ఎ) భారతీయ పౌరుడై ఉండాలి.

బి) అడ్వర్‌టైజ్ చేయబడిన ఆర్.జి.జి.యల్.వి. డిస్ట్రిబూటర్ షిప్పు ప్రతిపాదిత ప్రదేశము యొక్క నివాసి అయి ఉండాలి.

(సి) కనీసం 10వ తరగతి లేదా తత్సమానమైన గుర్తించబడిన విద్యార్హత కలిగి ఉండాలి.

(డి) దరఖాస్తు తేదీనాటికి 21 సం॥ల కంటే తక్కువ వయస్సు మరియు 45 సం॥ల వయస్సు పైబడి కలిగి ఉండరాదు.

ఇ) బహుళ డీలర్/డిస్ట్రిబ్యూటర్‌షిప్ యొక్క ప్రమాణములకు కట్టుబడి ఉండాలి.

బహుళ డీలర్/డిస్ట్రిబ్యూటర్‌షిప్ ప్రమాణములు అనగా, ఒక కుటుంబ యూనిట్‌లో ఎవరేని ఒక సభ్యునికి ఇప్పటికే ఏదేని ఒక పి.యస్.యు. చమురు కంపెనీ యొక్క డీలర్‌షిప్ / డిస్ట్రిబ్యూటర్‌షిప్/ రాజీవ్‌గాంధీ గ్రామీణ ఎల్.పి.జి. వితరక్ డిస్ట్రిబ్యూటర్‌షిప్ కొరకు యల్.ఓ.ఐ. ఇవ్వబడి ఉన్నట్లయితే, అట్టి 'కుటుంబ యూనిట్'లో ఇతర వ్యక్తులకు క్రొత్త డీలర్‌షిప్ / డిస్ట్రిబ్యూటర్‌షిప్పు ఇవ్వబడదు. అనగా ఒక కుటుంబ యూనిట్‌కు పి.యస్.యు చమురు కంపెనీ యొక్క కేవలం ఒకే ఒక రీటైల్ ఔట్‌లెట్ / యస్.కె.ఓ. - యల్.డి.ఓ. డీలర్‌షిప్ / యల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్‌షిప్పు/రాజీవ్‌గాంధీ గ్రామీణ ఎల్.పి.జి. వితరక్ డిస్ట్రిబ్యూటర్‌షిప్ మాత్రమే ఇవ్వబడుతుంది.

కుటుంబ యూనిట్ అనగా, దరఖాస్తు దారు వివాహిత వ్యక్తి అయితే, సదరు సంబంధిత వ్యక్తి, అతని / ఆమె యొక్క జీవిత భాగస్వామి, మరియు వారి అవివాహితులైన కుమారు (లు) / కుమార్తె (లు) అని అర్థము. దరఖాస్తుదారు అవివాహిత వ్యక్తి అయితే, కుటుంబ యూనిట్ అనగా సదరు సంబంధిత వ్యక్తి, అతని / ఆమె యొక్క తల్లిదండ్రులు మరియు అతని / ఆమె యొక్క అవివాహితులైన సోదరుడు (లు) /సోదరి(లు) అని అర్థం. విడాకులు పొందిన వారి విషయంలో కుటుంబ యూనిట్ అనగా సదరు సంబంధిత వ్యక్తి, సంబంధిత వ్యక్తికి కస్టడి ఇవ్వబడిన అవివాహిత కుమారుడు (లు) / కుమార్తె (లు) అని అర్థము. వితంతువు/వితంతుడు విషయంలో కుటుంబ యూనిట్ అనగా సదరు సంబంధిత వ్యక్తి, అవివాహిత కుమారు (లు) / కుమార్తె (లు) అని అర్థము.

యఫ్) ఓపెన్ మరియు ఉమ్మడి కేటగిరి వారు ఏదేని షెడ్యూల్డ్ బ్యాంక్‌లో సేవింగ్ బ్యాంకు అకౌంట్ (దరఖాస్తు తేది నాటికి) మరియు ఫిక్స్‌డ్ డిపాజిట్, యన్.యస్.సి. బాండ్లు, మూచువల్ ఫండ్‌లు, కిసాన్ వికాస్ పత్రాలు, ఏదైన ఇతర ఇన్‌వెస్ట్‌మెంట్ కలిపి కనీసం 2 లక్షల రూపాయలు కలిగి ఉండాలి.యస్.సి./యస్.టి. అభ్యర్థులు 2 లక్షల

రూపాయల కన్న తక్కువ ఉన్నాకూడా దరఖాస్తు చేసుకోవచ్చును. దరఖాస్తు దారుని స్వంత లేక కుటుంబ యూనిట్ సభ్యులకు సంబంధించిన మొత్తము సొమ్ము చూపవచ్చును. అన్ని క్యాటగిరిల వారికి దరఖాస్తుదారు ప్రకటించిన మొత్తము సొమ్ము ప్రకారము మార్కులు ఇవ్వబడును.

జి) నింపబడిన యల్.పి.జి. సిలిండర్లు నిల్వచేయుటకు గోదాము ప్లాటు యొక్క కనీస కొలతలు 20 మీ. X 24 మీ. ఆర్.జి.జి.యల్.వి. ప్రతిపాదిత ప్రాంతము నందు సొంతముగా కలిగి యుండాలి.

సొంతముగా కలిగి యీండాలి అంటే అభ్యర్థి పేర ప్లాటు యొక్క క్లియర్ ఓనర్షిప్ టైటిల్ లేద బహుళ డీలర్/ డిస్ట్రిబ్యూటర్షిప్ యొక్క ప్రమాణామునకు సంబంధించి ప్రకటించిన కుటుంబ యూనిట్ పరిధిలో వచ్చు కుటుంబ సభ్యుని పేర క్లియర్ ఓనర్షిప్ టైటిల్ ఉండాలి. కుటుంబ యూనిట్లోని సభ్యుని పేర గోదాము ప్లాటు ఉన్నచో అతని నుండి అభ్యర్థి పేర సమ్మతి పత్రము ఉండవలెను.

గోదాము/ గోదాము నిర్మించుటకు ఉద్దేశించబడిన భూమి అన్ని వాతావరణ పరిస్థితులలో వాహనములు సులభముగా ప్రవేశించుటకు వీలైనదిగా (పబ్లిక్ రోడ్ లేదా అభ్యర్థి యొక్క ప్రైయివేటు రోడ్డు పబ్లిక్ రోడ్డుకు కలుపుతూ) ఉండాలి. ప్లాటు (స్థలము) సమతలంగా, ఒకే ఒక ముక్కగాను, పై నుండి విద్యుత్తు సరఫరా వైరులు, టెలిఫోన్ లైనులు లేనిదిగాను ఉండాలి. ప్లాటు నుండి పైపు లైనులు/ కాలువలు/ మురికి కాలువ/నాలాలు/పబ్లిక్ రోడ్డులు పోతూ ఉండకూడదు.

హెచ్) పరిపుష్టమైన మానసిక మరియు శారీరక ఆరోగ్యము కలిగి యుండాలి.

ఐ) శిక్ష విధించబడిన అభ్యర్థులు లేదా నైతిక పతనము/ ఆర్థిక పరమైన నేరాల కు సంబంధించి ఏదేని న్యాయస్థానముచే, అభియోగములు మోపబడిన వ్యక్తులు దరఖాస్తు చేసుకొనుటకు అనర్హులై ఉంటారు.

జె) నిరూపించబడిన అవకతవకలకు గాను రద్దు చేయబడిన ఏదేని ఆయిల్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్/డీలర్ దరఖాస్తు చేసుకొనుటకు అనర్హులై ఉంటారు.

**5. ప్రకటిత ప్రాంతం ఏ వర్గానికైతే రిజర్వ్ చేయబడినదో అట్టి వర్గానికి అర్హతకు సంబంధించిన నిర్దిష్టమైన షరతులు.**

**ఎ) ఓపెన్ క్యాటగిరి** : అభ్యర్థి అన్ని వర్గాల ఉమ్మడి అర్హత సంతృప్తి పరచినచో ఓపెన్ క్యాటగిరిలో ధరఖాస్తు చేసుకోవచ్చును.

**బి) షెడ్యూల్డు కులము / షెడ్యూల్డు తెగ వర్గము (యస్.సి. / యస్.టి)**

భారత రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్డు కులములు / షెడ్యూల్డు తెగలు (యస్.సి / ఎస్.టి) గా గుర్తించబడిన కులాలు / జాతులవారు అర్హులై ఉంటారు.

అభ్యర్థి యస్.సి / యస్.టి. వర్గానికి చెందిన వారని ధృవీకరిస్తూ, భారత ప్రభుత్వముచే నోటిఫై చేయబడిన అర్హత కలిగిన అధికారిచే జారీచేయబడిన ధృవీకరణ పత్రాన్ని వారు తమ దరఖాస్తుతోపాటు దాఖలు చేయవలసి ఉంటుంది.

**సి) ఉమ్మడి క్యాటగిరి :**

ఉమ్మడి క్యాటగిరి కింద (సి.సి) దిగువ కేటగిరీకి చెందిన ఏ అభ్యర్థి అయినా దరఖాస్తు చేయవచ్చును.

**I) డిఫెన్స్ పర్సనల్ (రక్షణ సిబ్బంది) వర్గము (డి.పి.)**

డిఫెన్స్ పర్సనల్ (రక్షణ సిబ్బంది) అనగా, సాయుధ దళాలు (అనగా ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్) మరియు యుద్ధంలో మరణించిన వారి వితంతువులు / వారిపై ఆధారపడినవారు, యుద్ధంలో అంగవైకల్యం సంప్రాప్తించిన / విధినిర్వహణలో అంగవైకల్యం ప్రాప్తించిన వారు, దేశరక్షణ కారణాల మేరకు యుద్ధంలో మరణించిన సాయుధ దళాల సభ్యుల వితంతువులు / వారిపై ఆధారపడిన వారు మరియు దేశరక్షణ కారణాల మేరకు శాంతి పరిరక్షణలో అంగవైకల్యం ప్రాప్తించినవారు.

రక్షణ దళాలు (డి.పి) వర్గంలో ధరఖాస్తు చేసుకొను వ్యక్తులు అతను / ఆమె ఏ ఆర్.జి.జి.యల్.వి. డిస్ట్రిబ్యూటర్ షిప్ కొరకు ధరఖాస్తు చేస్తున్నారో అట్టి డిస్ట్రిబ్యూటర్ షిప్ కొరకు అట్టి వ్యక్తిని ప్రాయోజితం (స్పాన్సర్ ) చేస్తూ భారత ప్రభుత్వం రక్షణ యంత్రాంగం యొక్క డైరెక్టర్ జనరల్ ఆఫ్ రీ-సెటిల్‌మెంట్ (డి.జి.ఆర్)చే జారీ చేయబడే అర్హత ధృవపత్రాన్ని దాఖలు చేయవలసి వుంటుంది. ఒక డిస్ట్రిబ్యూటర్ షిప్ కొరకు జారీచేయబడిన ధృవీకరణ పత్రం మరొక డిస్ట్రిబ్యూటర్ షిప్‌కు చెల్లుబాటు అవదు. కావున ప్రస్తుత ప్రకటనను పురస్కరించుకొని ఏదేనీ నిర్ధిష్టమైన ప్రాంతం కొరకు ప్రాయోజితం (స్పాన్సర్) చేయబడితే మాత్రమే అట్టి అభ్యర్థి యొక్క అభ్యర్థిత్వం పరిగణలోకి తీసుకొనబడుతుంది.

**II) పారామిలటరీ / పోలీసు / ప్రభుత్వ సిబ్బంది (పి.యం.పి)**

ఈ క్రింద చూపబడిన వ్యక్తులు అర్హులై వుంటారు.

కేంద్రప్రభుత్వము, మరియు రాష్ట్రాల పోలీసు దళాలు, కస్టమ్స్ మరియు సెంట్రల్ ఎక్సైజ్ శాఖ, నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఎకనామిక్ ఇంటిలిజెన్స్ బ్యూరో, డైరెక్టరేట్ జనరల్‌ఆఫ్ యాంటీ - ఎవేజన్ మరియు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్‌లచే నియమింపబడిన ఉద్యోగులు, బి.ఎస్.ఎఫ్., సి.ఆర్.పి.ఎఫ్, సి.ఐ.ఎస్.ఎఫ్., ఐ.టి.బి.పి., రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, స్పెషల్ రిజర్వుడ్ పోలీస్, స్పెషల్ ఆర్మ్‌డ్ పోలీస్, కోస్ట్‌గార్డ్స్, అస్సాంరైఫిల్స్ మొదలైనవాటిలో పనిచేసిన వారితో కలుపుకొని పారామిలటరీ బలగాల సిబ్బంది పోలీసు ఉద్యోగులు మరియు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల వివిధ శాఖలలో పనిచేస్తూ తమ విధి నిర్వహణలో అశక్తులుగా లేదా వికలాంగులుగా గాని అయినవ్యక్తులు ఈ వర్గంకింద అర్హులై వుంటారు. విధి నిర్వహణలో మరణించినట్లైతే వారి వితంతువులు / వారిపై ఆధారపడి బతుకుతున్నవారు ఈ వర్గంకింద అర్హులై వుంటారు.

ఈ వర్గం క్రింద ధరఖాస్తు చేసుకునే వ్యక్తులు సంబంధిత సంస్థ / ప్రభుత్వ విభాగంనుండి అట్టి కార్యాలయ ముఖ్య అధికారి లేదా ప్రభుత్వం యొక్క అండర్ సెక్రటరీ హోదాకు తక్కువ కాని హోదా కలిగిన అధికారిచే సంతకము చేయబడిన ఒక ధృవీకరణ పత్రాన్ని ధాఖలు చేయవలసి వుంటుంది.

**III) శారీరక వికలాంగ వర్గము (పి.హెచ్.)**

కాళ్ళు లేదా చేతులకు కనీసం 40 శాతం శాశ్వత (పాక్షిక) అంగవైకల్యం కలిగిన, లేదా కాళ్లు చేతులు కలుపుకొని 50 శాతం శాశ్వత (పాక్షిక) అంగవైకల్యం గలిగిన వ్యక్తులు ఈ వర్గం క్రింద పరిగణనలోనికి తీసుకొనబడతారు. ఇందుకొరకు "అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆర్థోపెడిక్ సర్జన్స్, యు.యస్.ఎ." వారిచే వెలువరించబడి, వారి తరపున "ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, జి.టి. రోడ్డు, కాన్పూర్" వారిచే ప్రచురించబడిన "మాన్యువల్ ఫర్ ఆర్థోపెడిక్ సర్జన్ ఇన్ ఎవాల్యుయేటింగ్ పర్మినెంట్ ఫిజికల్లీ ఇంపెయిర్‌మెంట్"లో ఉదహరించబడిన ప్రమాణాలు వర్తిస్తాయి.

కనీసం 40 శాతం వైకల్యం కలిగి ఉన్న చెవిటి, మూగ మరియు గుడ్డివారు కూడా ఈ వర్గం క్రింద అన్ని డిస్ట్రిబ్యూటర్‌షిప్పులు/ డీలర్‌షిప్పులకు అర్హులవుతారు. అయితే పూర్తి గుడ్డివారు అర్హులుకారు.

ఈ వర్గం క్రింద దరఖాస్తు చేసుకొనే వ్యక్తులు వివిధ వైకల్యాలను అంచనా వేయుటకు సంబంధించిన మార్గదర్శక సూత్రాలు మరియు ధృవీకరణకు సంబంధించిన విధానముల గురించి, భారత ప్రభుత్వ గెజిట్ ఎక్స్‌ట్రార్డినరీ, కొత్త ఢిల్లీ, నెం. 154, తేదీ జూన్ 13, 2001 ప్రకారం కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన మెడికల్ బోర్డు వారిచే జారీచేయబడిన ధృవీకరణ ప్రతము చేయవలసిన ఉంటుంది.

**IV) క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన వారి వర్గము (ఒ.యస్.పి) :**

ఈ క్రింద చూపబడిన వ్యక్తులు అర్హులై ఉంటారు.

i) అర్జున / ఖేల్ రత్న అవార్డు గ్రహీతలు

ii) ఒలంపిక్స్ / ఏషియన్ /కామన్‌వెల్త్ /గుర్తింపబడిన ప్రపంచ ఛాంపీయన్ షిప్ క్రీడలలో మెడల్స్ సాధించిన వారు.

iii) గుర్తింపు పొందిన జాతీయ ఛాంపియన్‌షిప్పులలో నేషనల్ ఛాంపియన్లు (మొదటి స్థానం పొందిన వారు)

iv) నేషనల్ అడ్వెంచర్ అవార్డీలు.

ఈ కేటగిరి క్రింద దరఖాస్తు చేసే అభ్యర్థులు జాతీయ ఛాంపియన్ షిప్పులు నిర్వహించే గుర్తింపు పొందిన జాతీయ సమాఖ్య (యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ, భారత ప్రభుత్వం గుర్తించిన విధంగా) లేదా భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ నుండి ఒక ధృవీకరణ పత్రాన్ని దాఖలు చేయాలి.

**6. డిస్ట్రిబ్యూటర్లచే స్వీయ పర్యవేక్షణ**

రాజీవ్‌గాంధీ గ్రామీణ యల్.పి.జి. వితరక్ డిస్ట్రిబ్యూటర్‌షిప్పు కొరకు ఎంపిక చేయబడిన వ్యక్తి, డిస్ట్రిబ్యూటర్‌షిప్పు యొక్క వ్యవహారాలను స్వయంగా నిర్వహిస్తూ డిస్ట్రిబ్యూటర్‌షిప్పు యొక్క రోజువారి పనితీరుపట్ల పూర్తి దృష్టిని పెట్టవలసి ఉంటుంది. అతను/ ఆమె మరే ఇతర ఉపాధిని/ ఉద్యోగాన్ని పొందుటకు అర్హులు కారు. ఒకవేళ ఎంపిక చేయబడిన వ్యక్తి అప్పటికే ఉద్యోగస్థుడై ఉన్నట్లయితే అతను/ఆమె అట్టి ఉద్యోగానికి రాజీనామా చేయవలసి ఉంటుంది.

ఎంపిక కాబడిన అభ్యర్థి ఉద్యోగస్థుడయితే లెటర్ ఆఫ్ అపాయింట్‌మెంట్ జారీ చేయబడుటకు ముందు ఉద్యోగానికి విరమణ చేసి, వారి యజమాని నుండి విరమణ ఆమోదము పొందినట్లుగా ఆధారమును దాఖలు చేయవలసి ఉంటుంది.

**7. మౌలిక వసతులను సమకూర్చుకొనే సామర్థ్యము, మరియు వివరములు**

నింపబడిన ఎల్.పి.జి. సిలిండర్లను నిల్వ చేయుటకు గాను, చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్ మరియు పెట్రోలియం మరియు ఎక్స్‌ప్లోజివ్ సెఫ్టీ ఆర్గనైజేషన్ (పి.ఇ.యస్.ఓ) చే ఆమోదించబడిన గోదాము అవసరమై ఉంటుంది. షోరూము నెలకొల్పడానికి 2.6 మీటర్లు X3 మీటర్లు కొలతలు గల రూము గోదాము దగ్గరగాని లేదా దరిదాపులో గాని అవసరమవుతుంది.

గోదాము/ గోదాము నిర్మించుటకు ఉద్దేశించబడిన భూమి, ప్రకటిత ప్రాంతము యందు ఉండి, అన్ని రకముల వాహనములు సులభంగా ప్రవేశించుటకు వీలైనదిగా ఉండవలెను. ప్లాటు (స్థలము) సమతలముగా, ఒకే ఒక ముక్కగాను, పై నుండి విద్యుత్తు సరఫరా వైరులు, టెలిఫోన్ లైనులు లేనిదిగాను ఉండాలి. ప్లాటు నుండి పైపు లైనులు/ కాలువలు/ మురికి కాలువ/ నల్లాలు/ పబ్లిక్ రోడ్డులు పోతూ ఉండకూడదు. ప్లాటు యొక్క కనీస కొలతలు 20 మీ.X 24 మీటర్లు.

రాజీవ్‌గాంధీ గ్రామీణ ఎల్.పి.జి. వితరక్ డిస్ట్రిబూటర్ సిలిండర్లను కస్టమర్ ఇంటి వద్ద ఇవ్వవలసిన అవసరం ఉండదు. ఎల్.పి.జి. సిలిండర్లు గోదాము నుండి కస్టమర్స్‌కు రిటేల్ సెల్లింగ్ ప్రైస్ (ఆర్.యస్.పి.) రుసుముకు ఇవ్వబడును.

8. **ఎల్.పి.జి. గోదాము మరియు షోరూము**

ఒక వేళ ఎంపికైన అభ్యర్థి ఏ కారణంగానైనా చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్ తగు విధంగా ఆమోదించిన ఎల్.పి.జి. గోదామును మరియు చమురు కంపెనీ ప్రామాణిక లేఔట్ మేరకు షోరూం నిర్మించలేని ఎడల అప్పుడు దరఖాస్తుదారుకు చేయబడిన కేటాయింపు దానంతటదే రద్దయిపోతుంది.

9. **"కార్పస్ నిధి" పథకము క్రింద యస్.సి./ యస్.టి. వర్గం రాజీవ్‌గాంధీ గ్రామీణ ఎల్.పి.జి. వితరక్ డిస్ట్రిబ్యూటర్‌షిప్పులకు ఆర్థిక సహాయాన్ని అందించే పథకము :**

కార్పస్ నిధి పథకము క్రింద యస్.సి./ యస్.టి. వర్గాల కొరకు రిజర్వు చేయబడిన డిస్ట్రిబ్యూటర్‌షిప్పులకు ఆర్థిక సహాయం అందించబడుతుంది. కార్పస్ నిధి పథకము క్రింద ఈ క్రింద పేర్కొనబడిన ఆర్థిక సహాయము అందచేయబడుతుంది.

సంబంధిత చమురు కంపెనీ-యల్.పి.జి. గోదామును కట్టించుకోడానికి / ఇతర మౌలిక వసతుల కొరకు ఒక లక్ష రూపాయలు సెక్యూర్డ్ లోన్ క్రింద ఇస్తుంది. పాలసీ ప్రకారము ఈ రుసుమును ప్రతి 14.2 కె.జి రిఫీల్ సిలెండర్ మీద 20% డిలర్‌షిప్ కమీషన్ రూపంలో రికవరీ చేయబడును.

సంబంధిత చమురు కంపెనీ, డిస్ట్రిబ్యూటర్‌షిప్పు ఆపరేషన్ యొక్క పూర్తి ఆపరేషన్ కొరకు 11 శాతం వార్షిక వడ్డీ క్రింద తగినంత వర్కింగ్ క్యాపిటల్‌ను కూడా అందిస్తుంది. వర్కింగ్ క్యాపిటల్ మరియు 11 శాతం వార్షిక వడ్డీ- ఈ రెండింటిని 100 నెలసరి సమాన వాయిదాలలో డిస్ట్రిబ్యూటర్ షిప్పు, ఆరంభమైన తరువాత 13వ మాసం నుండి తిరిగి వసూలు చేయటం జరుగుతుంది.

10. **దరఖాస్తు ఫారము:**

పత్రిక ప్రకటనలో ప్రచురించబడిన రాజీవ్‌గాంధీ గ్రామీణ ఎల్.పి.జి. వితరక్ దరఖాస్తు ఫారము యొక్క నమూనా సంబంధిత చమురు కంపెనీల వెబ్‌సైట్‌లలో www.iocl.com; www.bharatpetroleum.com, ebharatgas.com, www.hindustanpetroleum.com కూడా లభ్యం అవుతాయి

i) దరఖాస్తును, ప్రకటనలో పొందుపరచబడిన నిర్దిష్టమైన నమూనాలో, తెల్ల కాగితంపై తయారు చేయాలి (ముఖ్యంగా టైప్ చేయించాలి)

ii) దరఖాస్తు రుసుము - దరఖాస్తులు రూ. 1,000 (అక్షరాల ఒక వేయి రూపాయలు మాత్రము), మరియు యస్.సి./ యస్.టి. అభ్యర్థుల విషయంలో అయితే రూ. 500/- (అక్షరాల అయిదు వందల రూపాయలు మాత్రము)

iii) సదరు దరఖాస్తు ఫారములో తెలిపిన విధముగా సంబంధిత నిబంభనలన్నీ నెరవేర్చబడినవని నిరూపించుకొనుటకు దరఖాస్తు పత్రంలో మరియు ప్రకటనలో పేర్కొన్న నిబంధనలు పూర్తిగా చదువుకోవలెనని దరఖాస్తుదారులందరికి కోరడమైనది.

11. **అర్హత ప్రమాణాలు:**

అర్హతా ప్రమాణాలు సంతృప్తిపరిచే దరఖాస్తుదారులందరు ఇచ్చిన సమాచారం ఆధారంగా మొత్తం 100 మార్కుల నుంచి మదింపు చేయబడతారు. మదింపు ప్రమాణం ఆర్థిక సామర్థ్యానికి 50 మార్కులతో, ఆదాయానికి 10 మార్కులతో, విద్యార్హతలకోసం 40 మార్కులతో మార్కింగ్ పద్ధతిమీద ఆధారపడి ఉంటుంది.

1. ఆర్థిక స్థోమతపై మార్కులు ఇవ్వబడేందుకు ప్రమాణం (50 మార్కులు)

| సబ్ హెడ్ | వివరణ | గరిష్ఠ మార్కులు | మదింపు | |
|---|---|---|---|---|
| 1ఎ. సేవింగ్స్ బ్యాంక్/ పెట్టుబడులు | ఎ) బ్యాంకులోని పొదుపు ఖాతాలో మొత్తం (దరఖాస్తు తేది నాటికి)<br>బి) షెడ్యూల్డ్ బ్యాంకులో అన్-ఎంకబర్డ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా వెంటనే నగదు రూపంలో మార్చుకోవడానికి వీలైన ఏ ఇతర రిసోర్స్ అయిన (ప్రకటన తేది నాటికి) | 50 | (రిలేషన్ షిప్ క్లాజ్ కింద వివరించిన విధంగా తనపేర లేదా కుటుంబ సభ్యులపేర ఎఫ్‌డి/ఎన్ఎస్‌సిలు/వాటాలు/ పెట్టుబడి బాండ్స్ మీద ఆధారపడి ఇవ్వబడే మార్కులు రూ. 8,000/- లేదా 8,000/- మల్టీపుల్స్‌లో అంతకన్నా ఎక్కువ గల ప్రతి యూనిట్‌పై 1 మార్పు ఇవ్వబడుతుంది. | |
| 1బి. రుణం ఏర్పాటు చేయగల స్థోమత | సి) అవసరమైతే రుణం ఇవ్వడానికి బ్యాంకర్స్/ ఆర్థిక సంస్థల లెటర్ (దరఖాస్తు తేదీ నాటికి) | 10 | దిగువ విధంగా బ్యాంకర్లు/ద్రవ్య సంస్థల నుంచి లెటర్ ఆధారంగా ఇవ్వబడే మార్కులు. | |
| | | | రుణం రకం రూ. | ఇవ్వబడే మార్కులు |
| | | | >=రూ.1 లక్ష నుండి < 2 లక్షల వరకు | 8 |
| | | | >=రూ.2 లక్షల నుండి < 3 లక్షల వరకు | 9 |
| | | | >=రూ.3 లక్షల నుండి < 4 లక్షల వరకు | 10 |
| 1సి. ఆస్తులు | ఇతర ఆస్తులు (ప్రకటన తేది నాటికి) | 5 | స్థిరాస్థి/ఇతర ఆస్తుల యొక్క ప్రభుత్వ ఆమోదిత వాల్యూయర్‌చే వాల్యుయేషన్ ఆధారంగా దిగువ తెలిపిన విధంగా ఇవ్వబడే మార్కులు | |
| | | | ఆస్తుల విలువ | ఇవ్వబడే మార్కులు |
| | | | >=2 లక్షలు < 3 లక్షలు | 3 |
| | | | >=3 లక్షలు < 4 లక్షలు | 4 |
| | | | >=4 లక్షలు | 5 |
| **గరిష్ఠ మార్కులు** | | **50** | | |

సేవింగ్స్ బ్యాంక్/పెట్టుబడికోసం రుణం ఏర్పాటు చేయడానికి స్థోమత, ఆస్తుల కోసం కలిపి గరిష్ఠంగా 50 మార్కులు, అభ్యర్థి పైన తెలిపిన 1ఎలో 50 మార్కులు పొందితే, ఆ తర్వాత 1బి మరియు 1సికి మదింపు జరగదు.

2. ప్రస్తుతం ఆదాయంపై మార్కులు ఇచ్చేందుకు ప్రమాణాలు (గరిష్ఠంగా 10 మార్కులు)

| | | | |
|---|---|---|---|
| ఆదాయం | ఆస్థి, వ్యాపారం, వ్యవసాయం, వడ్డీ, డివిడెంట్, అద్దె ఆదాయాలు, రాయల్టీ మొదలైనటువంటి అన్ని సోర్సులకు సాలుకు ఆదాయ మార్గం | 10 | ఆదాయపన్ను రిటర్న్ ప్రకారం లేదా ఆదాయంపై అఫిడవిట్ ప్రకారం ఆర్థిక సంవత్సరానికి ఆదాయ గరిష్ఠ మార్కులు 10. రూ.1000 లేదా 1000 మల్టిపల్‌లో అంతకన్న ఎక్కువ గల ప్రతి యూనిట్‌పై 0.1 మార్కులు ఇవ్వబడతాయి. |
| **గరిష్ఠ మార్కులు** | | **10** | |

3. విద్యార్హతపై మార్కులు ఇవ్వడానికి అర్హత ప్రమాణం (గరిష్ఠంగా 40 మార్కులు)

| అర్హత వివరణ | మార్కులు | మదింపు |
|---|---|---|
| గ్రాడ్యుయేట్ లేదా అంతకన్నా ఎక్కువ | 40 | అర్హత మీద ఆధారపడి |
| సీనియర్ సెకండరీ అంటే గుర్తింపు పొందిన బోర్డు నుంచి (10+2) సిబిఎస్ఇ లేదా తత్సమానం | 35 | |
| గుర్తింపు పొందిన బోర్డు నుంచి మెట్రిక్యులేషన్ - X స్టాండర్డ్ లేదా తత్సమానం | 32 | |
| **గరిష్ఠ మార్కులు** | **40** | |

RGGLV ఇవ్వడానికి క్వాలిఫికేషన్ అయ్యేందుకు దరఖాస్తుదారు ఎస్‌సి/ఎస్‌టి కేటగిరి కింద కేటాయించబడిన ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్‌షిప్స్ కోసం కనీసం 60% మార్కులు, ఇతర కేటగిరి కోసం కనీసం 80% మార్కులు.

## 12. ఎంపిక విధానం

12.1 సంబంధిత ఆయిల్ కంపెనీకి చెందిన ఇద్దరు అధికార్లు కలిగిన కమిటీ దరఖాస్తును పరిశీలించి దరఖాస్తులో ఇవ్వబడిన సమాచారం ఆధారంగా దరఖాస్తుదార్లకు మార్కులు ఇస్తుంది.

12.2 ఎంపిక కనీస అర్హత మార్కులు పొందే అర్హులైన అభ్యర్థుల నుంచి లాట్ తీయడం ద్వారా జరుగుతుంది. ఎస్‌సి/ఎస్‌టి కేటగిరీ క్రింద రిజర్వు చేయబడిన ప్రదేశాల కోసం కనీస అర్హత మార్కులు 60% ఇతర కేటగిరి ప్రదేశాలన్నిటి కోసం 80%.

12.3 అర్హులైన అభ్యర్థులు, క్వాలిఫై కాకుండా ఉన్నప్పటికీ అర్హులైన అభ్యర్థులు, లాట్‌లో డ్రా చెయ్యటానికి క్వాలిఫై అయిన అభ్యర్థుల వివరాలు సంబంధిత ఆయిల్ కంపెనీ కార్యాలయం నోటీసు బోర్డులో మరియు సంబంధిత ఆయిల్ కంపెనీ వెబ్‌సైట్‌లో లభించేట్లు చేయబతారు.

12.4 అభ్యర్థులందరికీ తమ దరఖాస్తు స్థితి గురించి విడిగా తెలియజేయబడుతుంది. అనర్హులైన మరియు క్వాలిఫై కాకుండా అర్హులైన అభ్యర్థులు లెటర్ తేది నుండి 15 రోజుల్లోగా నివేదనలను పంపవచ్చును.

12.5 అన్ని నివేదనలు/ఫిర్యాదులు 3 నెలల్లోగా పరిష్కరించబడేలా చేసేందుకు ఆయిల్ కంపెనీ ప్రయత్నాలు చేయగలదు.

12.6 నివేదనలు/ఫిర్యాదులు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించిన తర్వాత, క్వాలిఫై అయిన అర్హులైన అభ్యర్థులందరూ లాట్ డ్రా కోసం నిర్ణీత తేదీ, సమయంలో నిర్ణీత ప్రదేశంలో హాజరుకావలసిందిగా కోరబడుతారు. అది స్థానిక వార్తా పత్రికల్లో ప్రచురించబడుతుంది. ప్రతి క్వాలిఫై అయిన అభ్యర్థికి లాంఛనంగా నంబరు జారీ చేయబడుతుంది. ఈ లాంఛన నంబరు అతని/ఆమె దరఖాస్తులో నమోదుచేయబడుతుంది.

12.7 అన్ని లాంఛన నంబర్లు అభ్యర్థుల కంపెనీ అధికార్ల, స్థానిక ఎం.పి., ఎం.ఎల్.ఏ., జిల్లా పరిషత్‌ల నుంచి ఆహ్వానించబడిన అతిథుల పంచాయత్ సమితి ఛైర్మన్, సర్పంచ్, రెవెన్యూ అధికార్లు మొ॥ వారి సమక్షంలో ఖాళీ పెట్టెలో ఉంచబడతాయి. అయితే కనీసం 50% మంది అభ్యర్థులు (డ్రాలో పేరున్నవారు) సంబంధిత కంపనీ అధికార్లు లాట్ల డ్రాతో ముందుకు సాగడానికి సరిపోతుంది. డ్రా పద్ధతి వీడియోగ్రాఫ్ తీయబడుతుంది.

12.8 ఇక లాంఛన నంబరు తీసి, లాంఛన నంబరు కేటాయించబడిన అభ్యర్థి ఎంపికైన అభ్యర్థిగా ప్రకటించబడతారు.

12.9 ఎంపికైన అభ్యర్థికి ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించబడుతుంది. అభ్యర్థి దరఖాస్తులో ఇచ్చిన సమాచారం సరైనదని కనుగొన్న సందర్భంలో, అనుమతి పత్రం ఎంపికైన అభ్యర్థికి జారీ చేయబడుతుంది.

12.10 ఫీల్డ్ ఇన్విస్టిగేషన్‌లో కనుగొన్న అంశాల కారణంగా ఎంపికైన అభ్యర్థి తిరస్కరించబడితే లేదా ఎంపికైన అభ్యర్థి నిర్ణీత కాలంలోగా రాజీవ్ గాంధీ గ్రామీణ ఎల్‌పిజి వితరక్ కోసం సదుపాయాలు అభివృద్ధి చేయలేకపోతే, అతని అభ్యర్థిత్వం రద్దవుతుంది. తదుపరి అభ్యర్థిని ఎంపిక చేసేందుకు పేరా 12.3 నుండి 12.6 వరకు తెలిపిన విధంగా పద్ధతిపాటిస్తూ మిగిలిన క్వాలిఫై అయిన అర్హులైన అభ్యర్థుల నుంచి తిరిగి డ్రా నిర్వహించబడుతుంది.

**13. రాజీవ్‌గాంధీ గ్రామీణ యల్.పి.జి. వితరక్ డిస్ట్రిబ్యూషన్ షిప్ అరంభించుట**

ఎంపికైన అభ్యర్థికి ఫీల్డ్ వెరిఫికేషన్ చెయ్యటం జరుగుతుంది.ఫీల్డ్ వెరిఫికేషన్‌లో అప్లికేషన్‌లో ఇచ్చిన వివరములు నిజమైన యెడల లెటర్ ఆఫ్ ఇంటెంట్ (యల్.ఓ.ఐ) ఇవ్వబడుతుంది. ఎంపికైన అభ్యర్థి యల్.ఓ.ఐ లో ఇచ్చిన నియమ నిబంధనలు పాటించి అందులో ఇచ్చిన కాల పరిమితి ప్రకారము డిస్ట్రిబూటర్ షిప్ ఆరంభించవలెను. డిస్ట్రిబూటర్ షిప్ ఆరంభించక ముందు లెటర్ ఆఫ్ అపాయింట్‌మెంట్ (ఎల్.ఓ.ఏ) ఇవ్వబడుతుంది మరియు ఆర్.జి.జి.యల్.వి. అగ్రిమెంట్ పైన సంతకం చెయ్యవలసి ఉంటుంది. అగ్రిమెంట్ మొదట 5 సంవత్సరముల వరకు ఉంటుంది, సంతృప్తికరముగా నడిపినచో తదుపరి ప్రతి 5 సంవత్సరములకు పొడిగింపబడుతుంది.

**14. సెక్యూరిటీ డిపాజిట్**

ఎంపికి చేయబడిన అభ్యర్థి, నియామకపు ఉత్తర్వు జారీ చేయబడుటకు పూర్వము, సంబంధిత చమురు కంపెనీ పేర రూ. 2.0 లక్షలు వడ్డీ లేని సెక్యూరిటీ డిపాజిట్ రూపములో చెల్లించవలసి ఉంటుంది. రెజిగ్నేషన్/ టెర్మినేషన్ సమయములో, తమకు రావలసిన బకాయిలు ఏమయినా ఉన్నట్లయితే అట్టి వాటిని ఇట్టి మొత్తము నుండి మినహాయించుకొనే అధికారము చమురు కంపెనీకి ఉంటుంది. ఏది ఏమైనప్పటికి నిరూపింపబడిన అవకతవకల కారణంగా డిస్ట్రిబ్యూటర్‌షిప్పు రద్దు చేయబడినట్లయితే సదరు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తము జప్తు చేసుకొనబడుతుంది.

**15. ఇబ్బందులు/ఫిర్యాదుల పరిష్కారపద్ధతి:**

పేరా 12.4లో తెలిపిన విధంగా RGGLV ఎంపికకు వ్యతిరేకంగా అందిన ఏ ఫిర్యాదు అయిన దిగువ విధంగా పరిష్కరించబడగలదు.

15.1 అగంతకుల ఫిర్యాదులు సాధారణంగా పరిశీలించబడవు.

15.2 ఫిర్యాదు అందిన మీదట, ప్రాథమికంగా అన్ని ఫిర్యాదులు పరిష్కరించాలనే ఉద్దేశంతో ఆరోపణల వివరాలు 30 రోజుల్లోగా ఆధారిత డాక్యుమెంట్లలో దాఖలు చేయవలసినదిగా కోరుతూ రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదుదారుకు ఆయిల్ కంపెనీచే లెటర్ పంపబడుతుంది. డాక్యుమెంట్లు, వివరాలు కోరేటప్పుడు, ఇన్వెస్టిగేషన్స్ కాలంలో ఫిర్యాదు తప్పు మరియు/లేదా సారంలేనిదని కనుగొన్న సందర్భంలో చట్టం క్రింద ఇచ్చిన విధంగా ఫిర్యాదుదారుపై చర్య తీసుకోవడానికి ఆయిల్ కంపెనీకి హక్కు ఉందని ఫిర్యాదుదారుకు తెలియజేయబడుతుంది.

15.3 సంబంధిత ఆయిల్ కంపెనీ ఫిర్యాదు ప్రతిస్పందనను పరిశీలిస్తుంది. ఫిర్యాదుదారు నిర్దిష్టమైన పరిశీలించతగు ఆరోపణలు లేవని కనుగొన్న సందర్భంలో అవి దాఖలు చేయబడుతాయి.

15.4 ఫిర్యాదు గురించి ఇన్వెస్టిగేట్ చేయడానికి నిర్ణయం తీసుకుంటే, ఒక సీనియర్ అధికారి దర్యాప్తు చేస్తారు. ఆ తర్వాత ఫిర్యాదుపై నిర్ణయం దిగువ విధంగా తీసుకోబడుతుంది.

15.4.1 ఫిర్యాదు తగినదిగా లేదు

ఫిర్యాదు ధాఖలు చేయబడుతుంది. ఫిర్యాదుదారుకు తదనుసారంగా సలహా ఇవ్వబడుతుంది.

15.4.2 నిరూపించబడిన ఫిర్యాదు

నిరూపించబడిన ఫిర్యాదు అయిన సందర్భంలో ఫిర్యాదుదారుకు తదనుసారంగా సలహా ఇవ్వబడుతుంది. సంబంధిత ఆయిల్ కంపెనీ తగిన చర్య తీసుకుంటుంది.

**16. తప్పుడు సమాచారం దాఖలు:**

ధరఖాస్తుదారు RGGLVగా నియమించబడే ముందు లేదా ఆ తర్వాత ఏ సమయంలోనైనా తప్పుడు సమాచారాన్ని దరఖాస్తుదారు ఇచ్చారని కనుగొంటే కేటాయింపు వెంటనే రద్దు చేయబడుతుంది. పని ప్రారంభించిన సందర్భంలో RGGLV టెర్మినేట్ చేయబడుతుంది.

**17. సాధారణ ప్రకటన:**

17.1 RGGLV లు నెలకు 600 రీఫిల్స్ నింపగల అంచనా సామర్ధ్యం, 1800 ఎల్‌పిజి కలెక్షన్ల ఆధారంగా ప్రతిపాదించబడతారని దరఖాస్తుదార్లు గమనించవలెను. ప్రొప్రయిటర్ తాను స్వీయ పరివేక్షణలోనే నడపాలి. దరఖాస్తుదార్లు వ్యాపార సామర్ధ్యం మీద తమకు తాము సంతృప్తి పడాలి.

17.2 ఈ బ్రోచర్‌లో ఇచ్చిన వివరాలు సమాచారానికి మాత్రమే తమ విచక్షణ మేరకు ఏ నియమ నిబంధననైనా సవరించుటకు మార్పు చేయుటకు తొలగించుటకు లేదా చేర్చుటకు ఆయిల్ కంపెనీకి హక్కు కలదు. దరఖాస్తుదారు అతడు/ఆమె దరఖాస్తు చేసే ప్రదేశానికి ఈ ప్రకటనలో వెలువడిన నియమనిబంధనలను పాటించాలి.

17.3 ఈ బ్రోచర్‌లో ఇచ్చిన అంశాలు పాలసీ డాక్యుమెంట్‌గా పరిశీలించబడవు, న్యాయపరంగా కోట్ చేయరాదు. అవసరమైతే ఈ బ్రోచర్‌లో ఇచ్చిన విషయాలపైన స్పష్టీకరణ ఇవ్వడానికి లేదా ఇంటర్ ప్రిటేషన్‌కు ఆయిల్ కంపెనీదే తుది అధికారం. ఈ బ్రోచర్‌లో ఇచ్చిన విషయాలను తప్పుగా అర్ధం చేసుకోవడం నుండి లేదా తప్పుగా ఇంటర్ ప్రిటేషన్ నుంచి ఎటువంటి నష్టం లేదా హాని లేదా పరిమాణాలకు ఆయిల్ కంపెనీ బాధ్యత వహించదు. ఎటువంటి నోటీసు లేకుండా కాలానుగతంగా ఈ బ్రోచర్‌లో అంశాలు సవరించుటకు కార్పొరేషన్‌కు హక్కుగలదు.